జగిత్యాల: పట్టణంలో జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభిస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి , అదనపు కలెక్టర్ బీఎస్ లత, అధికారులు, నాయకులు

కొడిమ్యాల: మల్యాల మండల కేంద్రంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నినాదాలు మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ప్రజాప్రతినిధులు, నాయకులు

జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు

మేడిపల్లి: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

జగిత్యాల/మెట్‌పల్లి/కోరుట్ల/జగిత్యాల టౌన్/ సారంగాపూర్/ పెగడపల్లి/ కొడిమ్యాల / మల్లాపూర్/ మెట్‌పల్లి రూరల్ / కోరుట్ల రూరల్/ మేడిపల్లి/ కథలాపూర్/ ఇబ్రహీంపట్నం/మెట్‌పల్లి టౌన్, ఏప్రిల్ 5: జిల్లా వ్యాప్తంగా శనివారం మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహాలు, చిత్రపటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కాగా, మెట్‌పల్లి పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు. సారంగాపూర్‌లోని కస్తూర్బాలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎస్ఐ దత్తాద్రి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పూడూరి శోభన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి శాతరాజు లక్ష్మీరాజం, ఉపాధ్యాయులు సునీత, గంగ, కానిస్టేబుల్ గొల్ల రవి, తిరుపతి, విద్యార్థినులు పాల్గొన్నారు. పెగడపల్లి మండల పరిషత్, తహసీల్ కార్యాలయంతో పాటు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు. కొడిమ్యాలలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి అంబేద్కర్ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు రవీందర్, స్వామి, మహేశ్, గంగయ్య, నర్సయ్య, ప్రసాద్, ప్రభుదాస్, రమేశ్, సురేశ్, రాజేశం, రాజశేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి, బుచ్చిరాములు, రామ్‌రెడ్డి పాల్గొన్నారు. మల్యాలలోని ఎక్స్ రోడ్డు వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ రామ్మోహన్‌రావు, మల్యాల మాజీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం వెల్లుల్ల, జగ్గసాగర్, ఆత్మనగర్‌లో పంచాయతీ కార్యదర్శులు నారాయణ, ప్రశాంత్, నిజామొద్దీన్, మాజీ ఎంపీపీ పాలెపు నీల, మాజీ ఉపసర్పంచ్ చిలివేరి విజయ్, రాజేందర్, కోరుట్ల, మల్లాపూర్, కథలాపూర్ మండలాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు. మేడిపల్లి, భీమారం మండల పరిషత్ కార్యాలయాల ఆవరణలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎంపీడీవోలు పద్మావతి, నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, మాజీ జడ్పీటీసీ జలంధర్, మాజీ ఎంపీపీ ఇజ్రాయిల్, నాయకులు రమేశ్‌రెడ్డి, నరేశ్‌రెడ్డి, నాగరాజు, అరుణ్, శ్రీనివాస్‌రావు, శంకర్‌గౌడ్, రఘు, నరేశ్, సంజీవ్, ప్రశాంత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో జగ్జీవన్ రామ్ విగ్రహానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, ఆర్డీవో జీవాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్, తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పేట భాస్కర్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే, జగిత్యాలలోని ఇందిరా భవన్‌లో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంచినీళ్ల బావి చౌరస్తా సమీపంలో నిర్వహించిన జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, అదనపు కలెక్టర్ లత, అధికారులు, నాయకులు హాజరయ్యారు. జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, ఆర్డీవో మధుసూదన్, డీఎస్పీ రఘుచందర్, మున్సిపల్ కమిషనర్ స్పందన, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. జగిత్యాలలోని బీసీ సంఘ భవనంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, నాయకులు గంగాధర్, రాంచందర్, రోజా, నరేశ్‌కుమార్, వంశీ, మల్లీశ్వరి, రవి, హృషికేష్, నర్సయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇబ్రహీంపట్నంలో జగ్జీవన్‌రాం విగ్రహానికి తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రేవంత్‌రెడ్డి, రమేశ్, నాయకులు పాల్గొన్నారు. మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కమిషన్ మోహన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి, డీఈ నాగేశ్వర్‌రావు, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, హరితహారం ఇన్‌చార్జి విజయ్, వార్డు అధికారులు నిఖిల్, రచన, రమ్య, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ విష్ణువర్ధన్‌రెడ్డి, ముజీబ్, నిజాం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో..

ఐకమత్యంతోనే యాదవుల అభివృద్ధి

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 5: ఐకమత్యంతోనే యాదవుల అభివృద్ధి సాధ్యమవుతుందని యాదవ సంఘం అడహక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేశ్ యాదవ్ అన్నారు. మండలంలోని విట్టంపేట, మెట్లచిట్టాపూర్‌లో శనివారం యాదవులతో సమావేశం నిర్వహించి సభ్యత్వం నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ముఖ్య సలహాదారు తొట్ల చిన్నయ్య, ఇన్‌చార్జులు అంకం శంకర్, లక్కం మహిపాల్, పోతారపు రమేశ్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సత్కారం

మారుతీనగర్, ఏప్రిల్ 5: మెట్‌పల్లి బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి ఆకుల మానసను పట్టణంలోని రాంనగర్ కాలనీవాసులు శనివారం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జల, సుమ, మంజుల, రోజా, లావణ్య, లలిత, శాలిని, స్వరూప పాల్గొన్నారు.

శ్రీరామనవమికి సర్వం సిద్ధం

పెగడపల్లి/కోరుట్ల/వెల్గటూర్, ఏప్రిల్ 5: పెగడపల్లి, కోరుట్ల, వెల్గటూర్ మండలాల్లోని ఆలయాల్లో ఆదివారం నిర్వహించే శ్రీరామ నవమి వేడుకలకు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు. ఉత్సవాలకు భక్తులు తరలి రావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

కోరుట్ల ఎమ్మెల్యే పనితీరు భేష్

- రాష్ట్ర స్థాయిలో 12వ ర్యాంక్
- పీపుల్స్ పల్స్ సంస్థ సర్వేలో వెల్లడి

సంజయ్ కల్వకుంట్ల

మెట్‌పల్లి, ఏప్రిల్ 5: కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనతి కాలంలోనే ప్రజల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. నిరంతరం నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పాటుపడుతున్నారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం తీరును ఎండగడుతూ కోరుట్ల నుంచి జగిత్యాల వరకు పాదయాత్ర చేసిన విషయం తెలిసిందే. అదే విధంగా పార్టీ కార్యకర్తలు, ప్రజలతో ఆత్మీయ పలకరింపులతో తనదైనశైలీలో అభిమానం చాటుకుంటున్నారు. ప్రతి రెండు, మూడు నెలల కొకసారి ఆయా శాఖలకు సంబంధించి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ దిశా నిర్దేశం చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో తనకు మాట్లాడే అవకాశం వచ్చిన ప్రతిసారి నియోజకవర్గంలో విద్య, వైద్యం, రైతులు, ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు. స్వతహాగా వైద్యుడు కావడంతో అనారోగ్యంతో ఇబ్బందిపడుతూ తన వద్దకు వచ్చే వారికి వైద్యసేవ లందించడమే కాకుండా అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా పీపుల్స్ పల్స్ అనే సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేల పనితీరుపై నిర్వహించిన సర్వేలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు రాష్ట్ర స్థాయిలో 12వ ర్యాంక్ వచ్చింది. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 5: జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం జిల్లా సీపీఎస్ యూనియన్ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమావేశం టీజీసీపీఎస్ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు లింగమొల్ల సుదర్శన్‌గౌడ్, రాష్ట్ర కోశాధికారి మారం లింగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. అనంతరం జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా సాయిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గజేందర్, ట్రెజరర్‌గా రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా పొన్నాల గంగాధర్‌రెడ్డి, కారుణ్యకుమార్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా సంధ్యారాణి, అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీహరి, రమేశ్, సంయుక్త కార్యదర్శులుగా పత్రి గంగారెడ్డి, నాగరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా గణేశ్, వెంకటేశ్, ఈసీ మెంబర్లుగా మహేశ్, సల్మాన్, విజయ్ ఎన్నికయ్యారు.

మానేరులో క్యాట్ 2025 అవార్డుల ప్రదానోత్సవం

కొత్తపల్లి, ఏప్రిల్ 5 : కరీంనగర్ పద్మనగర్‌లోని మానేరు సీబీఎస్ఈ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం సాయంత్రం మానేరు క్యాట్– 2025 పోటీ పరీక్షలకు సంబంధించిన నగదు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మానేరు విద్యాసంస్థల ఆధ్వర్యంలో మార్చిలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్యాట్ 2025 పరీక్షను 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించగా సుమారు 1500 మందికి పైగా హాజరయ్యారు. తరగతుల వారీగా మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు అవార్డులను ప్రకటించారు. సాయంత్రం మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు వరుసగా రూ. 5వేలు, రూ. 3వేలు, రూ. 2వేల విలువైన చెక్కులను స్పెక్ట్రోఫి ఐఐటీ, నీట్ ఫౌండేషన్ సీఏవో ఎన్ కృష్ణయ్య నర్వా, మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి ప్రదానం చేశారు. మానేరు విద్యాసంస్థల అధినేత అనంతరెడ్డి మాట్లాడుతూ, క్యాట్ పోటీ పరీక్షను నిర్వహించడం ఇది 3వ సారి అని, మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు సుమారు లక్ష ఇరవై వేల వరకు నగదు అవార్డులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెక్ట్రోఫీ ఫౌండేషన్ సీఎస్ఎం మనుక రజినీకాంత్, మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతరెడ్డితో పాటు ప్రిన్సిపాల్‌లు, వైస్ ప్రిన్సిపాల్‌లు, అకాడమిక్ ఇన్‌చార్జిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

కథలాపూర్, ఏప్రిల్ 5: మండలంలోని అంబారిపేట, తుంగతుర్తి గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రధానవీధుల గుండా కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేశారు. కాంగ్రెస్ నాయకులు అంజయ్య, రవి పాల్గొన్నారు.

విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మాజీ మంత్రి జీవన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న ఏఎంసీ చైర్మన్ రాములుగౌడ్, పాలకవర్గ సభ్యులు

మార్కెట్ కమిటీ పాలక వర్గం నియామకం

పెగడపల్లి, ఏప్రిల్ 5: పెగడపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం శనివారం ఖరారైంది. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బుర్ర రాములుగౌడ్, వైస్ చైర్మన్‌గా సురకంటి సత్తిరెడ్డి, డైరెక్టర్లుగా సంకిటి శ్రీకాంత్‌రెడ్డి, చాట్ల విజయభాస్కర్, అజ్మీరా అంజి నాయక్, లింగంపల్లి మహేశ్, మ్యాకల మల్లయ్య (ట్రేడర్), దేశెట్టి లక్ష్మీరాజం, శ్రీరాం అంజయ్య, బాలసాని శ్రీనివాస్‌గౌడ్, మన్నె గంగరాజం, చెట్ల కిషన్ (ట్రేడర్), అడప తిరుపతి, తౌటు లావణ్య నియమితులయ్యారు. అలాగే, నందగిరి విండో చైర్మన్, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ ఏడీ కూడా డైరెక్టర్లుగా నియమితులయ్యారు. కాగా, జగిత్యాలలో విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

సంఘాలు- కార్యవర్గం

జగిత్యాల రూరల్: ఏపీఎంల సంఘం కార్యవర్గ సభ్యులు

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 5: జిల్లా కేంద్రంలో ఐకేపీ ఏపీఎంల సంఘ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కోల శ్రీనివాస చక్రవర్తి, ఉపాధ్యక్షులుగా ఆనం శంకర్, ప్రధాన కార్యదర్శిగా నరహరి, సహాయ కార్యదర్శిగా సమత, కోశాధికారిగా వై రమాదేవి, సలహాదారులుగా ఆర్ చంద్రకళ, రాజయ్య ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షుడు వోదెల గంగాధర్, సభ్యులు హుస్సేన్, త్రివేణి, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం..

నియామక పత్రం అందజేస్తున్న యాదవ సంఘ సభ్యులు

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 5: అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం మండల కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దీనవేణి రంజిత్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా అంగ మహేశ్‌యాదవ్, పట్టణాధ్యక్షుడిగా రమేశ్‌యాదవ్, కార్యదర్శిగా సాయి కుమార్ యాదవ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షుడు రెబ్బటి రాజశేఖర్‌యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేశ్‌యాదవ్, జిల్లా యూత్ కార్యదర్శి కుంబం మహేశ్‌యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజుయాదవ్, నాయకులు మధుయాదవ్, గంగాధర్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మారుతీనగర్, ఏప్రిల్ 5: మెట్‌పల్లి పట్టణంలోని కాశీబాగ్ హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షుడిగా యామ రంజిత్‌ను హనుమాన్ దీక్షాపరులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దిలీప్, సంపత్‌గౌడ్, సుదర్శన్, జెట్టి లక్ష్మణ్, హన్మాండ్లు, నర్సాగౌడ్, మనోజ్, మారుతి, ప్రసాద్, తేజ, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

అవసరం మేరకే సెల్‌ఫోన్ వినియోగించాలి

కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 5: సెల్ ఫోన్ అవసరం మేరకు మాత్రమే వినియోగించాలని, అతిగా వాడితే అనర్థాలు తప్పవని కరీంనగర్ రెండో టౌన్ మహిళా సీఐ శ్రీ లక్ష్మి సూచించారు. శనివారం నగునూర్ ఎస్సీఆర్ ఉన్నత పాఠశాలలో ఆనందం విద్య, వినోదం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు కరాటే బెల్ట్‌లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ ఎం. విజయ మోహన్‌రెడ్డి, కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.యాకయ్య, డైరెక్టర్లు డాక్టర్ పీఆర్ రాజేందర్, డాక్టర్ జి. ప్రశాంత్, డాక్టర్ కే శ్యాంసుందర్, మేనేజింగ్ డైరెక్టర్ బి. ఉపేందర్, లాయర్ హేమలత, హెచ్ఎం కె. చుక్కారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 5: గంజాయి అమ్ముతున్న వ్యక్తిని శనివారం జగిత్యాల రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. టీఆర్‌నగర్‌కు చెందిన షేక్ నజీర్ గంజాయి అమ్ముతున్నాడనే సమాచారంతో ధరూర్ శివారులో పట్టుకొని తనిఖీ చేయగా 131 గ్రాముల గంజాయి దొరికినట్లు పేర్కొన్నారు. షేక్ నజీర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదించడంపై హర్షం

జగిత్యాల, ఏప్రిల్ 5: లోక్‌సభలో వక్ఫ్ బోర్డు బిల్లు ఆమోదం పొందడం పట్ల భారత్ సురక్ష సమితి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం పట్టణంలో స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు, చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, వేముల పోచమల్లు, నరేందుల శ్రీనివాస్, గండ్ర ప్రవీణ్ రావు, ఎడమల వెంకట్ రెడ్డి, వేముల దేవరాజు, దుబ్బరాజం, భూమన్న, బాలన్న పాల్గొన్నారు.

రైతు సమ్మేళనంలో మెట్‌పల్లి వాసి ప్రతిభ

మారుతీనగర్, ఏప్రిల్ 5: హైదరాబాద్‌లో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి, సేంద్రియ రైతు సమ్మేళనంలో మెట్‌పల్లి వాసి అల్లాడి ప్రభాకర్ రూపొందించిన ఇన్నోవేటర్‌ను ప్రదర్శించారు. కేంద్ర మంత్రి జితేంద్రసింగ్, చేవేళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మీదుగా ప్రశంసా పత్రం, చిరుసత్కారం పొందారు.

దళితబంధు సాధన సమితి సభ్యుల నిరసన

నిరసన తెలుపుతున్న దళితబంధు సాధన సమితి సభ్యులు

కథలాపూర్, ఏప్రిల్ 5: కథలాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళితబంధు సాధన సమితి సభ్యులు శనివారం నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రెండో విడుత దళితబంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి నియోజకవర్గ అధ్యక్షుడు తీట్ల శంకర్, మండలాధ్యక్షుడు నల్ల గంగారెడ్డి, నాయకులు ఓంకార్, బాల్క సంజీవ్, వినోద్, రమేశ్, రవి పాల్గొన్నారు.

నిషేధాజ్ఞలు కొనసాగింపు: సీపీ గౌష్ ఆలం

కరీంనగర్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ) : సాధారణ పౌరులు, మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ మద్యపానంతో పాటు డీజే, డ్రోన్ల వినియోగంపై ఉన్న నిషేధాజ్ఞలు కొనసాగిస్తున్నట్లు సీపీ గౌష్ ఆలం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే అమలులో ఉన్న ఈ ఆజ్ఞలు ఈ నెల 30 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. అలాగే సంబంధిత ఏసీపీల అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించరాదని పేర్కొన్నారు. ఇతరులను గాయపర్చే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదని తెలిపారు. ఈ ఉత్తర్వులు ఈ నెల 30 వరకు అమలులో ఉంటాయని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై హైదరాబాద్ నగర పోలీసు చట్టం 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై ఐపీసీ 188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం ఫసలీ నిబంధనలను అనుసరించి చర్యలు ఉంటాయన్నారు.

అలరించిన పాఠశాల వార్షికోత్సవం

నృత్యం చేస్తున్న విద్యార్థులు

జగిత్యాల, ఏప్రిల్ 5: పట్టణంలోని జ్యోతి హైస్కూల్ వార్షికోత్సవం స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో శనివారం విస్మయం–2025 పేరిట ఘనంగా నిర్వహించారు. అలాగే, జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి సిద్ధార్థ విద్యాసంస్థల ఫౌండర్ మంజుల రమాదేవి, పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్ రావు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి శ్రీధర్‌రావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల డైరెక్టర్లు మౌనిక రావు, రజిత, అజిత, సుమన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల అభ్యన్నతికి ప్రభుత్వం కృషి

మేడిపల్లి: లబ్ధిదారుకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి, ఏప్రిల్ 5: పేదల అభ్యన్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మేడిపల్లి, భీమారంలోని రేషన్ దుకాణాల్లో శనివారం ఆయన లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం భీమారం మండలం మన్నెగూడెం, ఈదుల లింగంపేట, దేశాయిపేట గ్రామాల్లో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్, ఆర్డీవో జీవాకర్‌రెడ్డి, ఎంపీడీవోలు పద్మావతి, నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్‌కుమార్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, ఏనుగు రమేశ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కుందారపు జలంధర్, మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి మండల కేంద్రంలో..

పెగడపల్లి, ఏప్రిల్ 5: మండల కేంద్రంలోని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీని విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, ఏఎస్‌వో నిత్యానందం, ఆర్ఐ శ్రీనివాస్, ఎఫ్ఐ స్వామి, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు రాములుగౌడ్, శ్రీనివాస్‌యాదవ్, భాస్కర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్, ఏప్రిల్ 5: కథలాపూర్ మండలం చింతకుంటలోని రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

రేపు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

కోరుట్ల, ఏప్రిల్ 5: పట్టణంలోని కింగ్ గార్డెన్స్